


HAPPY Independence DAY

# క్రైమ్ మిర్రర్®

Voice of Anti Corruption

## తెలంగాణ జిల్లాలు

శనివారం 13-12-2025 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

# రెండవ విడత ఎన్నికలకు పటిష్ఠ భద్రతా ఏర్పాటు.

- శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఉపేక్షించేది లేదు.
- ఊరేగింపులు, ర్యాలీలకు అనుమతి లేదు
- దామరచర్ల లోని పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి భద్రతా ఏర్పాట్లు పరిశీలించిన ఎస్పీ పవార్.
- ప్రజలు శాంతి యుత వాతావరణంలో తమ ఓటు హక్కు వినియోగించుకోవాలి..



**నల్లగొండ నిఘా ప్రతినిధి(క్రైమ్ మిర్రర్):**

జిల్లాలో రెండవ విడత ఎన్నికలకు ఎలాంటి, అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పటిష్ఠ భద్రత ఏర్పాటు చేసినట్లు, జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ అన్నారు. దామరచర్ల పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి, అక్కడ భద్రతా ఏర్పాట్లను జిల్లా ఎస్పి పరిశీలించి మాట్లాడారు.. ఈ నెల 14న మిర్యాలగూడ డివిజన్ పరిధిలోని అడవిదేవులపల్లి, అనుముల, దామరచర్ల, మాడుగులపల్లి, మిర్యాలగూడ, నిడమనూరు, పెద్దవూర, తిరుమలగిరి సాగర్, త్రిపురారం, వేములపల్లి, మొత్తం 10 మండలాల్లోని 282 గ్రామ పంచాయితీలలో 2418 పోలింగ్ కేంద్రాలలో, రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికలు జరగనున్నాయన్నారు. ఇందుకు సంబంధించి ఎన్నికలను ప్రశాంత వాతారణంలో నిర్వహించేందుకు, ప్రతి మండలానికి సూమరు 200 చొప్పున 2000 మంది పోలీస్ సిబ్బందితో, ప్రతి మండలానికి ఒక డియస్పి స్థాయి అధికారి పర్యవేక్షణలో, రూట్ లుగా విభజించి ఎలాంటి సమస్యలు తలెత్తినా తక్షణమే అక్కడికి చేరుకునుని పరిష్కరించుటకు సీఐలు, ఎస్ఐ స్థాయి అధికారుల ఆధ్వర్యంలో, స్ట్రైకింగ్ ఫోర్స్, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్

3లో

## రెండవ దశ పల్లె పోరుకు

# సర్వం సిద్ధం.



5లో

# నాణ్యత పెంపుదల పైన దృష్టి పెట్టాలి

- సింగరేణి సంస్థ సుస్థిర మనుగడ కోసం..
- తక్షణమే తన బొగ్గు ధరల తగ్గింపు పైన
- కొత్త బ్లాకులు సాధించడానికి చొరవ చూపాలి
- కార్మిక సంక్షేమంలో ఎలాంటి రాజీ పడకుండా చర్యలు తీసుకోవాలి
- కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి



2లో

# రెండో విడత ఎన్నికల నేపథ్యంలో మండలాల వ్యాప్తంగా బాంబు డిస్పోజల్ టీమ్, డాగ్ స్క్వాడ్ తనిఖీలు.

**జిల్లా ఎస్పీ నితిక పంత్ ఆదేశాలు...**



**చింతల మానేపల్లి:డిసెంబర్ (క్రైమ్ మిర్రర్):** కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా పరిధిలోని కౌటాల, చింతలమనేపల్లి, బెజ్జుర్, సిర్పూర్ టీ, దహెగాం, పెంచికల్పేట్ మండలాలలో జరగనున్న గ్రామపంచాయతీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని, పోలింగ్ కేంద్రాలు మరియు పరిసర ప్రాంతాల్లో భద్రతా చర్యలను మరింత బలోపేతం చేయడానికి జిల్లా ఎస్పీ నితిక పంత్, ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ బాంబు డిస్పోజల్ టీమ్, డాగ్ స్క్వాడ్ టీమ్ ప్రత్యేక తనిఖీలు, చేపట్టినజిల్లా ఎన్నికల ముందు భద్రతా పరిస్థితిని సమగ్రంగా సమీక్షిస్తూ, పోలింగ్ కేంద్రాలు, రూట్ మ్యాపులు, ప్రజా రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాలు, వంతెనలు, బస్ స్టాండ్లు, గ్రామ ప్రవేశ ద్వారాల వద్ద తనిఖీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాంబు డిస్పోజల్ టీమ్, డాగ్ స్క్వాడ్ సిబ్బంది అనుమానాస్పద వస్తువులను గుర్తించే విధానం, భద్రతా ప్రోటోకాలు మరియు అత్యవసర స్పందన చర్యలను సమీక్షించారు. జిల్లా ఎస్పీ నితిక పంత్ మాట్లాడుతూ ఎన్నికలు పూర్తిగా శాంతియుతంగా, నిష్పక్షపాతంగా జరిగేందుకు అన్ని రకాల భద్రతా చర్యలు తీసుకుంటున్నాం. బాంబు స్క్వాడ్, డాగ్ స్క్వాడ్, రిజర్వ్ పోలీస్ ఫోర్స్, స్ట్రైకింగ్ ఫోర్స్ బృందాలు, రూట్ మొబైల్ టీమ్స్ నిరంతరం పర్యవేక్షణ చేపడుతున్నట్లు, ఎటువంటి అనుమానాస్పద కార్యకలాపాలు గమనించిన వెంటనే పోలీసులు సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరుతున్నామని ఎస్పీ తెలిపారు. రెండు విడత గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో 862 మంది పోలీస్ అధికారులు, సిబ్బందిని నియమించినట్లు ఎన్నికల ప్రక్రియలో ఎటువంటి చట్టవిరుద్ధ చర్యలకు పాల్పడరాదని, జిల్లా పోలీసులు ఎన్నికల భద్రతాపై పూర్తి దృష్టి పెట్టినట్టు తెలిపారు.

# ఉప సర్పంచి ఎన్నికపై రగడ

**నిబంధనలకు విరుద్ధంగా నిర్వహించారని ఆరోపణలు**

**కలెక్టరేట్ ఎదుట సర్పంచ్, వార్డు సభ్యుల ఆందోళన**



**ఆసిఫాబాద్ టౌన్ డిసెంబర్ (క్రైమ్ మిర్రర్):** గ్రామ ఉప సర్పంచ్ ఎన్నికలు నిబంధనలకు విరుద్ధంగా నిర్వహించారని ఆరోపిస్తూ కొత్తగా ఎన్నికైన సర్పంచ్‌తో పాటు ఏడుగురు వార్డు సభ్యులు శనివారం ఆసిఫాబాద్ కలెక్టరేట్ ఎదుట ఆందోళనకు దిగారు. ఎన్నికల ప్రక్రియలో తీవ్ర అవకతవకలు జరిగాయని వారు ఆరోపించారు. గ్రామ ఉప సర్పంచ్ ఎన్నికల్లో అభ్యర్థులకు సమానంగా ఓట్లు వచ్చినప్పటికీ, చట్టప్రకారం తీసుకోవాల్సిన చర్యలను పక్కనపెట్టి సర్పంచ్ అభిప్రాయాలను సేకరించకుండా ఏకపక్షంగా ఉప సర్పంచ్ పదవిని కేటాయించారని తెలిపారు. ప్రజాస్వామ్య పద్ధతులను తుంగలో తొక్కుతూ ఎన్నికలు నిర్వహించారని విమర్శించారు. ఎన్నికల సమయంలో విధుల్లో ఉన్న అధికారులు ప్రజాప్రతినిధులతో దురుసుగా వ్యవహరించారని, ప్రశ్నించిన వారిపై బెదిరింపులకు పాల్పడ్డారని ఆరోపించారు. ఈ వ్యవహారంపై అధికారుల వైఖరి అనుచితమని పేర్కొంటూ, సంబంధిత అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి, నిబంధనల ప్రకారం ఉప సర్పంచ్ ఎన్నికను మళ్లీ నిర్వహించాలని వారు కోరారు. గ్రామ ప్రజల తీర్పును గౌరవించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని, ప్రజాస్వామ్య విలువలను కాపాడాలని పిలుపునిచ్చారు. సమస్యపై స్పందించిన అధికారులు ఫిర్యాదును స్వీకరించి, పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

# నాణ్యత పెంపుదల పైన దృష్టి పెట్టాలి

**మంచిర్యాల ,13(క్రైమ్ మిర్రర్):** సింగరేణి సంస్థ సుస్థిర మనుగడ కోసం తక్షణమే తన బొగ్గు ధరల తగ్గింపు పైన, నాణ్యత పెంపుదల పైన దృష్టి సారించాలని, కొత్త బ్లాకులను సాధించడానికి చొరవ చూపాలని, కార్మిక సంక్షేమంలో ఎలాంటి రాజీ పడకుండా చర్యలు తీసుకోవాలని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు. హైదరాబాద్ సింగరేణి భవన్ లో ఆయన శనివారం సింగరేణి సంస్థపై ఉన్నత స్థాయి సమీక్షను నిర్వహించారు. బొగ్గు రంగంలో తాము కొన్ని సంస్కరణలు తీసుకురాబోతున్నామని, ఇకపై ప్రభుత్వ సంస్థలు పూర్తి అంకితభావంతో పనిచేస్తే తప్ప వాటిని ఎవరూ రక్షించలేరని జి. కిషన్ రెడ్డి అన్నారు. కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని నూతన కార్మిక చట్టాలను అమలులోకి తీసుకొచ్చామని, వీటిని పటిష్టంగా అమలు చేయాలని సూచించారు. సింగరేణిలో కార్మికుల సంక్షేమం విషయంలో ఎలాంటి రాజీ పడకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. అదే సమయంలో మానవ వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవాలని, కొత్త బ్లాకులను సాధించడం కోసం ప్రణాళిక బద్ధంగా పనిచేయాలన్నారు. సింగరేణి సంస్థ ప్రధాన వ్యాపకం బొగ్గు ఉత్పత్తి కాబట్టి బొగ్గు నాణ్యత ప్రమాణాల పెంపుదలకు వాషరీలను ఏర్పాటు చేయాలని, కొత్తగా వచ్చిన డ్రై వాషరీలను కూడా ఏర్పాటు చేసుకోవచ్చన్నారు. సింగరేణి భవిష్యత్ కోసం సమగ్ర కార్యాచరణ ప్రణాళికలను రూపొందించి నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి సంస్థ చైర్మన్ , ఎండీ ఎన్.బలరామ్ ముందుగా పవర్



పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సింగరేణి సంస్థకు సంబంధించిన ఆర్థిక పరిస్థితులు భవిష్యత్తు వ్యూహాల పైన వివరించారు. అంశాల వారీగా పలు సమస్యలపైన కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి మరియు బొగ్గు శాఖ ఉన్నతాధికారులు చర్చించారు. ఈ కార్యక్రమంలో బొగ్గు మంత్రిత్వ శాఖ కార్యదర్శి విక్రమ్ దేవ్ దత్, తెలంగాణ ఇంధన శాఖ కార్యదర్శి నవీన్ మిట్టల్, బొగ్గు మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి ఎస్.కె. కస్సి, బొగ్గు శాఖ వ్యక్తిగత కార్యదర్శి డా. పంకజ్ జైన్, బొగ్గు శాఖ సీనియర్ టెక్నికల్ అడ్వైజర్ బి.వీరా రెడ్డి, డైరెక్టర్ టెక్నికల్ బీరేంద్రకుమార్ ఠాకూర్, సిఎంపీడిఐఎల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శంకర్ నాగచారి తో పాటు సింగరేణి సంస్థ డైరెక్టర్లు ఎల్.వి సూర్యనారాయణ, కె.వెంకటేశ్వర్లు, గౌతమ్ పొట్రు, ఎం.తిరుమల రావు, ఈడి కోల్ మూమెంట్ బి.వెంకన్న, అడ్వైజర్ ఫారెస్ట్రీ మోహన్ చంద్ర పరిగెయిన్, జీఎం(కో ఆర్డినేషన్) టి.శ్రీనివాస్ , వివిధ విభాగాల జనరల్ మేనేజర్లు పాల్గొన్నారు.

# పొగమంచుతో ప్రమాదాల ముప్పు..

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : ఎస్పీ నితిక పంత్



**ఆసిఫాబాద్ డిసెంబర్ (క్రైమ్ మిర్రర్):** శీతాకాలం తీవ్రంగా కొనసాగుతున్న నేపథ్యంలో తెల్లవారుజామున, రాత్రి వేళల్లో పొగమంచు (ఫాగ్) అధికంగా ఏర్పడుతూ రోడ్డు ప్రమాదాల ముప్పు పెరుగుతోందని జిల్లా ఎస్పీ నితిక పంత్ హెచ్చరించారు. ఈ నేపథ్యంలో వాహనదారులు, ప్రజలు అత్యంత జాగ్రత్తలు పాటించాలని సూచించారు. పట్టణాలు, గ్రామాల్లో రోడ్లకు ఇరువైపులా ఉదయం వాకింగ్ చేసే వారు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందని తెలిపారు. పొగమంచు కారణంగా డ్రైవర్లకు ముందున్న వ్యక్తులు, వాహనాలు స్పష్టంగా కనిపించకపోవడంతో ప్రమాదాలు సంభవించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని పేర్కొన్నారు.

**పొగమంచు సమయంలో వాహనదారులకు సూచనలు:**

హెడ్‌లైట్లు, ఫాగ్ లైట్లు తప్పనిసరిగా ఆన్‌లో ఉంచాలి. పొగమంచు ఎక్కువగా ఉన్నప్పుడు లో బీమ్ మాత్రమే వినియోగించాలి. వేగ నియంత్రణ పాటించాలి. ఓవర్ స్పీడ్ పూర్తిగా నిషేధం. ముందున్న వాహనానికి సురక్షిత దూరం తప్పనిసరిగా పాటించాలి. రోడ్డుపై ఉన్న వైట్ మార్కింగ్ లైన్స్‌ను దాటి వెళ్లకూడదు. అవసరమైనప్పుడు మాత్రమే డిప్పర్, హారన్ వాడాలి. ఇండికేటర్లు, బ్రేక్ లైట్లు, వైపర్లు సక్రమంగా పనిచేస్తున్నాయో ముందుగానే పరిశీలించాలి.

**ఎదురువారిని బ్లైండ్ చేసే హై బీమ్ వాడరాదు.**

టైర్లు, బ్రేకులు, వాహనం మొత్తం కండిషన్ ముందుగానే చెక్ చేసుకోవాలి. రోడ్డు పక్కన అవసరం లేకుండా వాహనాలను నిలిపివేయరాదు. ఆపాల్సి వస్తే పార్కింగ్ లైట్లు ఆన్ చేయాలి. మద్యం సేవించి వాహనాలు నడపరాదు.

**వాకింగ్ చేసే ప్రజలకు సూచనలు:**

ఉదయం పొగమంచు ఎక్కువగా ఉండే సమయంలో హైవేలు, ప్రధాన రోడ్లపై వాకింగ్ చేయడం ప్రమాదకరం. విజిబిలిటీ తగ్గిన సమయంలో డ్రైవర్లకు ముందున్న వ్యక్తులు కనిపించకపోవడం వల్ల ప్రమాదాల ముప్పు అధికంగా ఉంటుంది. వాకింగ్ కోసం గ్రౌండ్లు, కాలనీలు, పార్కులు వంటి సురక్షిత ప్రదేశాలను వినియోగించాలి. రోడ్డు పక్కన నడవాల్సి వస్తే రెఫ్లెక్టివ్ లేదా లైట్ కలర్ దుస్తులు ధరించాలి. పిల్లలు, వృద్ధులు, మహిళలు రోడ్డు పక్కన వాకింగ్ చేయకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి. పొగమంచు ఎక్కువగా ఉండే ఉదయం 5 గంటల నుంచి 8 గంటల వరకు, అలాగే రాత్రి 8 గంటల తర్వాత అత్యవసర పరిస్థితులు తప్ప అనవసర ప్రయాణాలు చేయవద్దని ఎస్పీ సూచించారు. కుటుంబ సభ్యులు, ముఖ్యంగా పిల్లలు, వృద్ధుల భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. “ప్రతి పౌరుడి ప్రాణ భద్రతే మా ప్రాముఖ్యత. పొగమంచు సమయంలో తగ్గిన విజిబిలిటీ ప్రమాదాలకు దారి తీస్తుంది. డ్రైవర్లు, వాకింగ్ చేసే వారు సూచనలు తప్పనిసరిగా పాటిస్తేనే ప్రాణాలను కాపాడుకోవచ్చు,” అని ఎస్పీ నితిక పంత్ తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100 లేదా 112కు వెంటనే సమాచారం అందించాలని కోరారు.

# ఆదరించి దీవించండి అభివృద్ధి చేసి చూపిస్తా



క్రైమ్ మిర్రర్ వలిగొండ: యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని గుర్నాథ్ పల్లి గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా దానం రామ సోక్కంను నిలబెట్టడం జరిగింది. మీడియా సమావేశంలో మాట్లాడుతూ గుర్నాథ్ పల్లి గ్రామ ప్రజలకు, మా అక్కచెల్లెళ్లకు అన్నదమ్ములకు,నేను గుర్నాథ్ పల్లి గ్రామ సర్పంచిగా పోటీ చేస్తున్నాను.గ్రామ ప్రజలందరూ ఒక్కసారి నాకు అవకాశం ఇచ్చి నా యొక్క పుట్ బాల్ గుర్తుపై మీ యొక్క అమూల్యమైన ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించగలరని కోరారు.గ్రామ ప్రజలకి సేవ చేయడమే నా కోరిక నా ఆశయం ప్రతినిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామ అభివృద్ధికై కృషి చేస్తూ రాబోవు ఐదు సంవత్సరాలలో మండలంలోనే గుర్నాథ్ పల్లి గ్రామాన్ని అభివృద్ధిలో మొదటి స్థానంలో నిలబెట్టాలని కృత నిశ్చయంతో ఉన్నాను.గత 30 సంవత్సరాలుగా గ్రామ అభివృద్ధి కోసం ఎంతగానో కృషి చేశాను.గ్రామంలో ఉన్నటువంటి సమస్యలైన కాలనీవాసులకు కరెంటు పోల్స్,అండర్ గ్రౌండ్ డ్రైనేజీ,స్మశాన వాటిక వరకు రోడ్డు, సిసి రోడ్లు,దుర్గమ్మ గుడి వరకు సిసి రోడ్డు వేయించడం వయోవృద్ధులు వితంతువులు వృద్ధాప్య పింఛన్లు ఇప్పించడం ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయించడం,ఆంజనేయస్వామి గుడి నిర్మాణం అక్కడి వరకు సి సి రోడ్డు వేయించడం ఎస్సీ కాలనీ వాసులకు ముత్యాలమ్మ గుడి, కమిటీ హాల్ నిర్మాణం చేపట్టడం, గ్రంథాలయం ఏర్పాటు చేయించడం గుర్నాథ్ పల్లి నుండి లోతుకుంట వరకు బీటీ రోడ్డును ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో సాధ్యమైనంత తొందరగా పూర్తి చేయించడం,నేను సర్పంచ్ గా గెలవగానే పైన చెప్పిన పనులన్నీ పూర్తి చేస్తానని వాగ్దానం చేస్తున్నాను.గ్రామ ప్రజల యొక్క ఆశీర్వాదాలు మాపై ఉంచి మమ్మల్ని దీవించి ఆశీర్వదించండి.మీ యొక్క అమూల్యమైన ఓటు పుట్ ? గుర్తుపై వేసి భారీ మెజార్టీతో గెలిపించగలరని కోరారు.

## తప్పిపోయిన రెండేళ్ల 'హేమంత్'ను గంటలో క్షేమంగా తల్లిదండ్రుల చెంతకు చేర్చిన బాలానగర్ పోలీసులు

బాలానగర్, డిసెంబర్ 13 (క్రైమ్ మిర్రర్) : తప్పిపోయిన రెండేళ్ల బాలుడిని గంట వ్యవధిలోనే గుర్తించి, వాట్సాప్ గ్రూపుల సహాయంతో తల్లిదండ్రులకు సురక్షితంగా అప్పగించిన సంఘటన బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం జరిగింది. బాలానగర్ పోలీసులు అప్రమత్తంగా వ్యవహరించి, సాంకేతికతను ఉపయోగించుకోవడంతో బాలుడు క్షేమంగా కుటుంబం చెంతకు చేరాడు.తప్పిపోయిన బాలుడు: బాలానగర్ గురుమూర్తి నగర్‌కు చెందిన మహేందర్ కుమారుడు రెండేళ్ల హేమంత్ స్థానిక పిల్లలతో కలిసి ఆడుకుంటూ అడ్రస్ తెలియక తప్పిపోయాడు. బాలుడు గిరీనగర్ ప్రధాన రహదారిపై దిక్కుతోచక తిరుగుతుండగా, స్థానికులు గమనించి అనుమానంతో వెంటనే పోలీస్ కంట్రోల్ రూమ్‌కు సమాచారం అందించారు.

**పోలీసుల తక్షణ స్పందన:**

సమాచారం అందుకున్న వెంటనే, పెట్రోలింగ్ కార్ పోలీసులు ఖదీర్, రత్నం ఘటనా స్థలానికి చేరుకుని బాలుడిని స్టేషన్‌కు తరలించారు. అనంతరం సీఐ నర్సింహా రాజుకు సమాచారం అందించారు. పోలీసులు బాలుడి తల్లిదండ్రులను గుర్తించేందుకు వెంటనే చర్యలు చేపట్టారు. మొదట గిరీనగర్ పరిసర ప్రాంతాల్లో బాలుడి ఫోటోను పంపి ఆరా తీసినప్పటికీ ఫలితం లేకపోయింది. దీంతో పోలీసులు వ్యూహం మార్చి బాలుడి ఫోటోను గిరీనగర్




పరిసర ప్రాంతాల వాట్సాప్ గ్రూపులలో పోస్ట్ చేసి, వివరాలు తెలిస్తే తెలియజేయమని కోరారు.

**వాట్సాప్ గ్రూపుల ద్వారా గుర్తింపు:**

తమ కుమారుడు కనిపించడం లేదని ఆందోళన చెందుతున్న తల్లిదండ్రులు వాట్సాప్ ద్వారా ఈ సమాచారం తెలుసుకున్నారు. వారు హుటాహుటిన బాలానగర్ పోలీస్ స్టేషన్ వద్దకు చేరుకున్నారు. పోలీసులు బాలుడిని పూర్తిగా ధ్రువీకరించుకున్న తర్వాత సంతోషంగా తల్లిదండ్రులకు అప్పగించారు. బాలుడిని కేవలం గంట వ్యవధిలో సురక్షితంగా తమకు అప్పగించిన ఇన్స్పెక్టర్ నర్సింహ రాజు నేతృత్వంలోని పోలీసులకు హేమంత్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# మూసాపేట్ ఆంజనేయ నగర్ లో గృహిణి ఆత్మహత్య

**భార్యాభర్తల మధ్య వివాదాలే ఆత్మహత్యకు కారణం**

కూకట్ పల్లి, డిసెంబర్ 13 (క్రైమ్ మిర్రర్): మూసాపేట్ ఆంజనేయ నగర్ ప్రాంతంలో నివాసముండే ఓ గృహిణి ఆత్మహత్య చేసుకున్న సంఘటన కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. కూకట్ పల్లి సిఐ కేవి సుబ్బారావు తెలిపిన వివరాల ప్రకారం గత మూడు నెలల క్రితం వెంకట సాయి యశ్వంత్ (27), చందన జ్యోతి (25) వివాహం చేసుకుని నగరంలోని మూసాపేట్ ఆంజనేయ నగర్ లో నివాసం ఉంటున్నారు. కాగా వెంకట సాయి యశ్వంత్ మెడ్ ప్లస్ లో ఉద్యోగం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. తరచుగా భార్యాభర్తల మధ్య గొడవలు జరుగుతుండడంతో మనస్థాపానికి గురైన చందనజ్యోతి ఫ్యాన్ కొక్కానికి బెడ్ షీట్ తో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. వెంకట సాయి యశ్వంత్ విధులు ముగించుకొని దాదాపు తెల్లవారుజామున మూడు గంటల సమయంలో ఇంటికి వెళ్లి చూసేసరికి తన భార్య బెడ్ షీట్ తో ఉరివేసుకొని కనిపించింది. వెంటనే కిందికి దింపి సమీపంలోని అమోర్ హాస్పిటల్ కి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు డాక్టర్లు ధృవీకరించారు. మృతురాలు చందన జ్యోతి తమ్ముడు జింక చంద్ర కిరణ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు సీఐ సుబ్బారావు తెలిపారు.





## కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం

చౌటుప్పల్,డిసెంబర్ 13. క్రైమ్ మిర్రర్ : చౌటుప్పల్ మండలం, ధర్మోజి గూడెం గ్రామంలో బిజెపి, సిపిఐ ఎం బలపరిచిన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి జువ్వి నరసింహ ఉంగరం గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ శనివారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య కాంగ్రెస్ నాయకులతో కలిసి గ్రామంలో ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామాలు అభివృద్ధి సాధించాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని తెలిపారు. కావున ప్రజలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించి గ్రామాన్ని అభివృద్ధి పరచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బత్తుల శ్రీహరి,మండల కోశాధికారి ఏనుగు రవీందర్ రెడ్డి, స్థానిక సంస్థల గ్రామ ఎన్నికల ఇన్చార్జి కొయ్యడ సైదులు గౌడ్, ఊదరి నరసింహ, వీరమల్ల సత్తయ్య గౌడ్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు రాచకొండ భార్గవ్, గ్రామ సీనియర్ నాయకులు యువజన కాంగ్రెస్ నాయకులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉత్తర నక్షత్ర జాతకనే శరణం అయ్యప్ప

**- శివకేశవ ఆలయంలో వైభవంగా అయ్యప్ప జన్మ నక్షత్ర ప్రత్యేక పూజలు**

**- శరణు ఘోషతో మార్మోగిన ఆలయ ప్రాంగణం**

క్రైమ్ మిర్రర్, మహాదేవపూర్ ప్రతినిధి: మహాదేవపూర్ మండలం సూరారం శివకేశవ ఆలయంలో గురు స్వామి పొడిశెట్టి రమేష్ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు వంగల సత్యనారాయణ చారి సూరారం అయ్యప్ప మాలధారణ భక్తుల సమక్షంలో అయ్యప్ప స్వామి జన్మ దిన నక్షత్ర పూజలు శనివారం అత్యంత వైభవంగా నిర్వహించారు. వేడుకల్లో భాగంగా స్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించారు. ఉదయం హోమాం, అష్టద్రవ్య ఫల అభిషేకం, అలంకరణ, పుష్పార్చన, అనంతరం ప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా అర్చకులు వంగల సత్యనారాయణ చారి మాట్లాడుతూ..ఉత్తర నక్షత్రం అయ్యప్ప స్వామికి అత్యంత పవిత్రమైన రోజు, శివుడు, విష్ణువు (మోహిని రూపంలో) కలయికతో ధనుర్మాసంలో ఉత్తరా నక్షత్రం, వృశ్చిక లగ్నంలో అయ్యప్ప జన్మించారు అని ఉత్తరా నక్షత్రం రోజున అయ్యప్ప భక్తులు ప్రత్యేక పూజలు, సత్సంగాలు నిర్వహించడం ఎంతో శ్రేయస్కరమని అన్నారు. ఈ కార్యక్రమంలో కన్నె స్వాములు ఉల్లి వెంకన్న, బల్లె రాజు, వంగల మనస్విని మరియూ అయ్యప్ప మాలధారణ భక్తులు పాల్గొన్నారు.





# బాలానగర్ డివిజన్‌లో శర వేగంగా అభివృద్ధి పనులు

**కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి**

**బాలానగర్, డిసెంబర్ 13 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ పరిధిలో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయని కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి అన్నారు. డివిజన్ పరిధిలోని రాజు కాలనీ (జెండా గల్లి) లో నూతనంగా నిర్మించిన విడిసిసి రోడ్డు పనులను డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సహకారంతో బాలానగర్ డివిజన్‌లో దాదాపు 90% అభివృద్ధి పనులు పూర్తి అయ్యాయని తెలిపారు. మిగిలిన పనులు కూడా త్వరలో పూర్తిచేసి ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్స్పెక్టర్ రాములు తోపాటు స్థానిక నాయకులు జేరుపోతుల రవీందర్ రావు, రంగంపేట్ శ్రీనివాస్ ముదిరాజ్, సుజాత గౌడ్, నర్రా దేవేందర్ రెడ్డి, ప్రేమ్ కుమార్, కందుల రమేష్, ముత్యాల మురళీధర్, మధులత తదితరులు పాల్గొన్నారు.

# మూసాపేట్ లక్ష్మీ నరసింహ దేవాలయం ఎదురుగా ఉన్న ఇంటిలో అకస్మాత్తుగా ఎగిసిపడ్డ మంటలు

**బాధితులను పరామర్శించి భరోసా కల్పించిన మాజీ కార్పోరేటర్ తూము శ్రావణ్ కుమార్**




**కూకట్ పల్లి, డిసెంబర్ 13 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గం, మూసాపేట్ లక్ష్మి నరసింహ స్వామి దేవాలయం ఎదురుగా ఉన్న ఇంటిలో అకస్మాత్తుగా మంటలు ఎగిసిపడి పక్కన ఉన్న బైక్ మెకానిక్ షాప్ కి అంటుకుని ఇంటితో పాటు షాప్ కూడా మంటల్లో దగ్ధమైంది. విషయం తెలుసుకున్న వెంటనే మూసాపేట్ మాజీ కార్పోరేటర్ తూము శ్రావణ్ కుమార్ సంఘటనా స్థలానికి చేరుకుని ఫైర్ ఇంజన్ పూర్తిగా మంటలు ఆరిపేసే వరకు అక్కడే ఉండి బాధిత కుటుంబాలకు ఓదార్చి వారికి అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా కల్పించారు.

# ఎల్.ఎల్.బి పూర్తి చేసి న్యాయ వాద వృత్తిలో కి అడుగు పెట్టిన మాదిరి ప్రిథ్వీరాజ్

**అమెరికాలో ఇంటర్నేషనల్ బిజినెస్ మేనేజ్మెంట్ విద్యను అభ్యసించిన ప్రిథ్వీరాజ్**

**విద్యతో సేవ సేవతో న్యాయం ఇదే మాదిరి ప్రిథ్వీరాజ్ మార్గదర్శనం బార్ కౌన్సిల్ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో అడ్వకేట్‌గా నమోదు**

**పటాన్ చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి డిసెంబర్ 13:** పటాన్ చెరు నియోజకవర్గ కేంద్రంలో సమాజ సేవనే లక్ష్యంగా నిత్యం ప్రజల మధ్య ఉంటూ.. సేవలందిస్తున్న మాదిరి ప్రిథ్వీరాజ్ తన విద్యా ప్రయాణంలో మరో ముఖ్యమైన మైలురాయిని చేరుకున్నారు. అమెరికాలో ఇంటర్నేషనల్ బిజినెస్ మేనేజ్మెంట్ విద్యను అభ్యసించిన అనంతరం, గత నాలుగు సంవత్సరాలుగా నిబద్ధతతో ఎల్.ఎల్.బి విద్యను అభ్యసించి విజయవంతంగా పూర్తి చేశారు. ఈ సందర్భంగా, శనివారం తెలంగాణ హైకోర్టులో,



బార్ కౌన్సిల్ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో అడ్వకేట్‌గా నమోదు పొందుతూ.. ప్రొవిజనల్ ఎన్‌రోల్మెంట్ సర్టిఫికేట్‌ను స్వీకరించారు. ప్రజా సేవ, న్యాయ పరిరక్షణ, సామాజిక న్యాయం పట్ల తనకున్న అంకితభావంతో న్యాయవృత్తిలో కూడా ప్రజల పక్షాన నిలబడాలని సంకల్పం వ్యక్తం చేసిన మాద్రి ప్రిథ్వీరాజ్ కి ఇది మరో గౌరవప్రదమైన అధ్యాయం. విద్యతో సేవ సేవతో న్యాయం ఇదే మాద్రి ప్రిథ్వీరాజ్ మార్గదర్శనం అని అభిమానులు శుభాకాంక్షలు తెలిపారు.

# పాపిరెడ్డి నగర్ డివిజన్ ను ఏర్పాటు చేయాలి

**కూకట్ పల్లి డివిజన్ వన్ ఓబిసి మోర్చా అధ్యక్షులు మురళీ కృష్ణ**

**కూకట్ పల్లి, డిసెంబర్ 13 (క్రైమ్ మిర్రర్) :** పాపి రెడ్డి నగర్ డివిజన్ ను ప్రత్యేక డివిజన్ గా ఏర్పాటు చేయాలని కూకట్ పల్లి డివిజన్ వన్ ఓబిసి మోర్చా అధ్యక్షులు మురళీ కృష్ణ అన్నారు. నూతనంగా ఏర్పడిన డివిజన్ ల పెంపులో భాగంగా శేర్లింగంపల్లి నియోజకవర్గం, కూకట్ పల్లి డివిజన్ లోని పాపిరెడ్డి నగర్ పేరు ను డివిజన్ గా ఏర్పాటు చేయాలని డివిజన్ వన్ ఓబీసీ మోర్చా అధ్యక్షులు మురళి కృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు. అత్యధికంగా బీసీలు ఉన్న ఓట్ల శాతాన్ని, పేద, మధ్యతరగతి ప్రజలను, ఇతర విభాగాలను పరిగణలోకి తీసుకొని నూతనంగా ఏర్పడిన కమల ప్రసన్న నగర్ డివిజన్ ను మార్చి పాపిరెడ్డి నగర్ డివిజన్ గా మార్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.





# మానసిక వికలాంగులకు సేవ చేయడం అభినందనీయం

**టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్**

**కూకట్ పల్లి, డిసెంబర్ 13 (క్రైమ్ మిర్రర్) :** మానసిక వికలాంగులను తల్లిదండ్రులే భారంగా భావించే నేటి పరిస్థితుల్లో వారిని చేరదీసి కోలుకునేలా సేవలందించడం నిజంగా అభినందనీయమని టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ కొనియాడారు. మోతీ నగర్ బబ్బుగూడ లోని జ్ఞానమాస్ మానసిక వికలాంగుల పాఠశాలలో దాతలు ఏర్పాటుచేసిన ఆట వస్తువుల ప్రారంభోత్సవ కార్యక్రమానికి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానసిక వికలాంగులకు సేవ చేయాలనుకోవడమే పెద్ద త్యాగ గుణానికి నిదర్శనం అన్నారు. డబ్బుతో సంబంధం లేకుండా ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం అంటే ఎంతో త్యాగనిరతి ఉండాలన్నారు. పాఠశాలకు అవసరమైన సహాయాన్ని వ్యక్తిగతంగాను, ప్రభుత్వ పరంగాను అందేలా చూస్తానన్నారు. గత 13 సంవత్సరాలుగా ఈ సంస్థ ద్వారా మానసిక వికలాంగ చిన్నారులను కంటికి రెప్పలా కాపాడు తున్న సంస్థ నిర్వాహకులు కళ్యాణి, కిరణ్ కుమార్ లను రమేష్ అభినందించారు . ఈ కార్యక్రమంలో నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, కొప్పిశెట్టి దినేష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ ఎన్నికలలో కర్నాటి రామకోటేశ్వరరావు ఘనవిజయం

**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 13 (క్రైమ్ మిర్రర్) :** డిసెంబర్ 11న జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు విజయ డంక మోగించారు. ఖమ్మం జిల్లా, బోనకల్లు మండలం, రాయన్నపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కర్నాటి రామకోటేశ్వరరావు ప్రత్యర్థులపై ఘనవిజయం సాధించారు. కాంగ్రెస్ సర్పంచ్ గా విజయం దక్కించుకున్న సందర్భంగా గ్రామ టిడిపి నాయకులు, కాంగ్రెస్ నాయకులు యంగల రాజ్ కుమార్ వెంగళ ప్రశాంతి ఆయనను మర్యాదపూర్వక కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.



## కొయ్యలగూడెం గ్రామ సర్పంచిగా స్వప్న అశోక్ ని గెలిపిద్దాం ఊరికి సేవ చేసే వారికే అవకాశం ఇద్దాం

**కొయ్యలగూడెం డిసెంబర్ 13, (క్రైమ్ మిర్రర్):** చౌటుప్పల్ మండలం కొయ్యలగూడెం గ్రామంలో స్థానికంగా ఉంటూ ప్రజలకు సేవ చేసే వారిని గెలిపించుకుందాం అని స్థానిక ఓటర్లు గుసగుసలాడుకుంటున్నారు. స్థానికంగా ఉంటూ ఆపద వచ్చింది అంటే పిలవగానే వచ్చి వెన్నంటి ఉండే కరిమికొండ స్వప్న అశోక్ ను ఉంగరం గుర్తుపై ఓటు వేసి గెలిపించుకుందాం అని చాలా వరకు నిర్ణయించుకున్నారు.





## డ్రగ్స్, గంజాయి పట్టివేత...100 గ్రాములు గంజాయి, 0.4 గ్రాముల ఎండిఎం ఏ డ్రగ్స్ స్వాధీనం

**నిందితుడు వద్ద నుండి ద్విచక్ర వాహనం, మొబైల్ ఫోన్ స్వాధీనం**

**కూకట్ పల్లి, డిసెంబర్ 13 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీ భాగ్యలక్ష్మి మొబైల్ షాప్ సమీపంలో గంజాయి అమ్మకాలు జరుపుతున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు ఎస్టిఎఫ్ డిటీంసిఐ నాగరాజు సిబ్బంది కలిసి తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో రేణిగుంట్ల అజయ్ (23) అనే యువకుడు గంజాయి అమ్ముతున్నట్లు గుర్తించారు. నిందితుడి వద్ద 100 గ్రాముల గంజాయి, 0.40 గ్రాముల ఎండిఎం ఏ డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నారు. నిందితున్ని డ్రగ్స్ ను, ద్విచక్ర వాహనాన్ని, మొబైల్ ఫోన్ ను కూకట్ పల్లి హౌసింగ్ బోర్డ్ ఎక్సైజ్ స్టేషన్లో అప్పగించినట్లు సిఐ నాగరాజు తెలిపారు.

## ఘనంగా కేశవరావు జన్మదిన వేడుకలు

**మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కార్పోరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్**



**కూకట్ పల్లి, డిసెంబర్ 13 (క్రైమ్ మిర్రర్) :** ముఖ్యమంత్రి ప్రధాన సలహాదారులు కే. కేశవ్ రావు జన్మదిన వేడుకలు ఆయన నివాసంలో అంగరంగ వైభవంగా జరిగాయి. జన్మదినం సందర్భంగా శేర్లింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ఆయన మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా దొడ్ల వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని ఆ భగవంతుని వేడుకున్నట్లు ఆయన తెలిపారు.

## కుమ్మరుల అభ్యున్నతికి అందరం కలిసికట్టుగా ముందుకు సాగాలి

**గండిపేట(క్రైం మిర్రర్):** కుమ్మరుల అభ్యున్నతికి అందరం కలిసికట్టుగా ముందుకు సాగాలని తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం హైదరాబాద్ జిల్లా యూత్ అధ్యక్షులు కొల్లూరి అర్జున్ అన్నారు. శనివారం సూగురి అరవింద్‌కు ఉచితంగా తన సొంత నిధులతో ఎలక్ట్రికల్ సారె మిషన్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులవృత్తులకు మరింత ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఎలక్ట్రిక్ సాయంతో నడిచే ఈ యంత్రం శాలివాహన కులస్తులకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు.

# రెండవ దశ పల్లె పోరుకు సర్వం సిద్ధం.





**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** రెండవ దశ గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ ఆదివారం జరగనున్నాయని ఈ ఈ నేపథ్యంలో శంకర్పల్లి మండలంలోని 23 గ్రామ పంచాయతీలకు 198 వార్డు సభ్యులకు ఎన్నికలు జరగనున్నట్లు శంకరపల్లి ఎంపీడీవో వెంకయ్య తెలిపారు. శంకర్పల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటుచేసిన పంపిణీ కేంద్రం ద్వారా ఎన్నికల సామాగ్రిని తరలించారు. ఎన్నికల విధుల్లో భాగంగా శంకర్పల్లి మండలంలో ఎనిమిది రూట్లలో పీవోలు 200 మంది, ఏపీవోలు 252 మంది విధులు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆదివారం జరిగే పంచాయతీ ఎన్నికల పోలింగ్ కు ఆయా గ్రామాలకు పోలింగ్ సిబ్బంది చేరుకున్నారు. ఎన్నికల సామాగ్రి పోలింగ్ సిబ్బందిని 10 బస్సుల ద్వారా ఆయా గ్రామాలకు తరలించినట్లు ఆయన పేర్కొన్నారు. మండలంలో 24 గ్రామపంచాయతీలకు ఉండగా అందులో రెండు గ్రామాలకు చెందిన సర్పంచులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మిగిలిన 23 గ్రామ పంచాయతీల గాను ఎన్నికలు జరగనున్నాయి. శంకర్పల్లి మండలంలో 37,798 ఓటర్లు ఉండగా అందులో పురుషులు 18709 మంది ఉండగా మహిళలు 19089 మంది ఉన్నారు.

# ప్రజల కోసం పనిచేసేవారినే గెలిపించాలి

**డబ్బు..మద్యానికి ఓటు అమ్ముకోకండి- గ్రామాల భవిష్యత్తు మీ చేతుల్లోనే**

**సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి**

**క్రైమ్ మిర్రర్, మిర్యాలగూడ:** నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేసే నాయకులను సర్పంచ్ ఎన్నికల్లో ఎన్నుకోవాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి ఓటర్లకు పిలుపునిచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ఉద్యమాలు చేస్తున్న సీపీఎం అభ్యర్థులను ప్రజా సేవకులుగా ఆదరించి గెలిపించాలని ఆయన కోరారు. ఆయా గ్రామాల్లో సీపీఎం పార్టీ పోటీ చేస్తున్నట్లు తెలిపారు. ప్రజల పక్షాన నిలబడే సీపీఎం అభ్యర్థులు, అలాగే సీపీఎం మద్దతుతో పోటీ చేస్తున్న వారిని గెలిపించడం ద్వారా ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని సూచించారు. డబ్బు, మద్యానికి ప్రలోభపడి ఓటును అమ్ముకోవద్దని హితవు పలికారు. తాత్కాలిక లాభాల కోసం ఓటును అమ్ముకుంటే ఐదేళ్ల పాటు నష్టపోవాల్సి వస్తుందని ఓటర్లు గుర్తించాలని అన్నారు. గ్రామాల అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగిన నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఇప్పటివరకు గ్రామ పంచాయతీలకు సరైన నిధులు కేటాయించకపోవడంతో అభివృద్ధి కుంటుపడిందని, రెండేళ్ల పాటు ప్రత్యేక అధికారుల పాలన కొనసాగడంతో గ్రామాల్లో సమస్యలు



తీవ్రంగా నెలకొన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. 'ఫ్యూచర్ సిటీ'ల మాదిరిగానే గ్రామాలను 'ఫ్యూచర్ విలేజ్'లుగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక చర్యలు అవసరమని పేర్కొన్నారు. పట్టణాల స్థాయిలోనే గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. దేశంలో కేరళ రాష్ట్రాన్ని ఆదర్శంగా తీసుకుని స్థానిక సంస్థలకు అధికారాలు కల్పించి, బడ్జెట్‌లో తగిన నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. సర్పంచ్ ఎన్నికల్లో ఓటర్లు ఆలోచించి ప్రజల కోసం పనిచేసే నాయకులను గెలిపిస్తే గ్రామాల సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు వినోద్ నాయక్, నాయకులు బొచ్చు కోటి రెడ్డి, ఉన్నాం వెంకటేశ్వర్లు, నాగయ్య, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# రైసింగ్ స్టార్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలకు ఎక్సలెన్స్ అవార్డు

**- ప్రదానం చేసిన ప్రముఖ ఎట్ టెక్ సంస్థ**

**- అవార్డు అందుకున్న రైసింగ్ స్టార్ కరస్పాండెంట్ మంజుల**

**క్రైమ్ మిర్రర్, మహాదేవపూర్ ప్రతినిధి:** విద్యా రంగంలో ఉత్తమ ఆవిష్కరణలు మరియు నైపుణ్యాలను ప్రోత్సహించడానికి పాఠశాలలు మరియు విద్యావేత్తల విజయాలను గుర్తించి అవార్డులు ప్రదానం చేసారు, ఈ సందర్భంగా మహాదేవపూర్ మండల కేంద్రంలోని రైజింగ్ స్టార్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల కరస్పాండెంట్ మంజుల, TRSMA గౌరవ అధ్యక్షులు యాదగిరి శేఖర్ రావు, స్టేట్ ప్రెసిడెంట్ శివరాత్రి యాదగిరి, జనరల్ సెక్రటరీ నడిపెల్లి వెంకటేశ్వర్లు చేతుల మీదగా స్కూల్ ఎక్సలెంట్ అవార్డు 2025-2026 అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మంజుల మాట్లాడుతూ...ఈ పురస్కారం మరింత ప్రోత్సాహాన్ని ఇస్తుందని ఎన్నో సంవత్సరాల




నిరంతర కృషికి, విద్యార్థిని విద్యార్థులను ఉన్నత విలువలతో తీర్చిదిద్దిన విధానాలకు దక్కిన గుర్తింపుగా తాము ఈ అవార్డును స్వీకరిస్తున్నామని హర్షం వ్యక్తం చేశారు.



# పంచాయతీ ఎన్నికలు సజావుగా జరగాలి

**సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్**

**మిర్యాలగూడ క్రైమ్ మిర్రర్, డిసెంబర్ 13:** మిర్యాలగూడ రెవెన్యూ డివిజన్ పరిధిలోని 10 గ్రామపంచాయతీల్లో ఆదివారం జరగనున్న పంచాయతీ ఎన్నికలను నిష్పక్షపాతంగా, పారదర్శకంగా, సజావుగా నిర్వహించాలని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం. నారాయణ్ అమిత్ అధికారులను ఆదేశించారు.శనివారం డివిజన్ పరిధిలోని 10 ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాలను ఆయన పరిశీలించారు. మిర్యాలగూడ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన మండల ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రంలో గ్రామాలకు వెళ్లనున్న పీఓలు, ఏపీఓలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఎన్నికల అధికారులు పూర్తి బాధ్యతతో విధులు నిర్వర్తించాలని సూచించారు.పంపిణీ కేంద్రాల్లో బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్లు, ఇతర ఎన్నికల సామాగ్రి ఏర్పాట్లను పరిశీలించారు. అలాగే సిబ్బందికి ఏర్పాటు చేసిన భోజన వసతులపై సంతృప్తి వ్యక్తం చేస్తూ భోజనం నాణ్యతను అడిగి తెలుసుకున్నారు.అనంతరం విలేఖరులతో మాట్లాడుతూ, మిర్యాలగూడ డివిజన్ పరిధిలోని 250 గ్రామపంచాయతీలకు జరుగుతున్న ఎన్నికల కోసం శిక్షణ పూర్తి చేసుకున్న 250 మంది ఆర్ఓలు, సుమారు 6,000 మంది పోలింగ్ అధికారులు, సిబ్బంది విధుల్లో పాల్గొంటారని తెలిపారు. ఎన్నికల ప్రక్రియను పర్యవేక్షించేందుకు 150 మంది జోనల్ ఆఫీసర్లు నియమించామని చెప్పారు.పోలింగ్ కేంద్రాల్లో దోమల నివారణకు ఒడోమాస్ బత్తిలు ఏర్పాటు చేస్తున్నామని, భద్రత కోసం 1,500 మంది పోలీసు సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేసినట్లు వివరించారు. సమస్యాత్మక, అతి సమస్యాత్మక గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్ట్రైకింగ్ టీములు సిద్ధంగా ఉంటాయని తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్ సదుపాయం కల్పిస్తున్నామని పేర్కొన్నారు. మొత్తం ఎన్నికల ఏర్పాట్లు సక్రమంగా ఉన్నాయని ఆయన భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్, జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ కుమార్, సబ్ కలెక్టరేట్ డీఏఓ శ్రీనివాస్ శర్మ, మండల స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ జూలకంటి వెంకట్ రెడ్డి, ఎంపీడీఓ ఎం. శేషగిరిశర్మ, ఎంపీఓ మాతంగి రమేశ్, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు చంద్రశేఖర్, లావణ్య, ఎంఈఓ బాలునాయక్ తదితరులు పాల్గొన్నారు.

# రెండవ విడత ఎన్నికలకు సర్వం సిద్ధం

**డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను సందర్శించిన అదనపు కలెక్టర్ చంద్రశేఖర్**

**సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి డిసెంబర్ 13:** రెండవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ నిర్వహణకు ఎన్నికల సామాగ్రి పంపిణీ కోసం శనివారంఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్ సందర్శించారు. ఝరాసంగం ఎంపీడీవో కార్యాలయాలలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్లలో ఎన్నికల సామాగ్రి పంపిణీ తీరుతెన్నులను అడిషనల్ కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. డిస్ట్రిబ్యూషన్ సెంటర్లో పోలింగ్ సిబ్బందికి తాగునీటి వసతి, వైద్య శిబిరం, అల్పాహారం, భోజన వసతి, షామి యానాలు ఇతర అన్ని వసతులు ఏర్పాటు చేసారు. పీ.ఓ, ఓ.పీ.ఓలతో కూడిన బృందాల హాజరుపై ఆరా తీశారు. ఎలాంటి గందరగోళానికి తావులేకుండా సిబ్బందికి పోలింగ్ సామాగ్రిని పక్కాగా అందించాలని సంబంధిత అధికారులకు చెప్పారు. పోలింగ అధికారులు చెక్ లిస్టుతో ఎన్నికల నిర్వహణకు సంబంధించిన సామాగ్రిని జాగ్రత్తగా పరిశీలించు కోవాలని ఆయన సూచించారు. పోలింగ్ సిబ్బందిని తరలించేందుకు సిద్ధంగా ఉంచిన వాహనాలను పరిశీ లించారు. సకాలంలో నిర్దేశిత పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది చేరుకునేలా పర్యవేక్షించాలని అధికారులకు ఆదేశించారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని



ఆర్ఓలకు సూచించారు. రెండవ విడత జిల్లాలో అందోల్, చౌటకూర్, ఝరాసంగం, కోహిర్, మొగుడంపల్లి, మునిపల్లి, పుల్కల్, రాయికోడ్, వట్పల్లి, జహీరాబాద్ మండలాల్లోని 229 సర్పంచ్, 1941 వార్డు సభ్యుల స్థానాలకు పోలింగ్ జరుగనున్నట్లు తెలిపారు. రెండో విడత ఎన్నికలు జరగనున్న 10 మండలాలలో మొత్తం 2,99,746 మంది ఓటర్లు ఉన్నారని, అందులో 1,47,985 మంది పురుషులు, 1,51,757 మంది మహిళలు, నలుగురు ఇతరులు ఉన్నారని తెలిపారు. పోలింగ్ నిర్వహణకు గాను 2700 మంది పిఓలను,3259 మంది ఓపివోలను నియమించినట్లు తెలిపారు. 436 పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా తమకు నచ్చిన అభ్యర్థికి నిర్భయంగా ఓటు వేసి పారదర్శక ఎన్నికలకు సహకరించాలని ఆయన కోరారు. అడిషనల్ కలెక్టర్ వెంట స్థానిక అధికారులు ఉన్నారు.

# సర్పంచ్ గా అవకాశం ఇవ్వండి... గ్రామాన్ని అభివృద్ధి చేస్తా

**మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో గ్రామ అభివృద్ధికై కృషి ఆశీర్వదించండి..అభివృద్ధి చేసి చూపిస్తా**

**మూసి ఒడ్డు సింగారం గ్రామ సర్పంచ్ గా ఒక్క అవకాశం ఇవ్వండి**

**నాయకుడిగా కాదు సేవకుడిగా మీ ముందుకు వస్తున్న కత్తెర గుర్తుకే ఓటు వేయండి నన్ను గెలిపించండి**

**కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి గుత్తికొండ భూపాల్ రెడ్డి**

**క్రైమ్ మిర్రర్, పాలకీడు:** రాష్ట్రనీటిపారుదల, పౌర సరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో మూసి ఒడ్డు సింగారం గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి గుత్తికొండ భూపాల్ రెడ్డి అన్నారు.ఆయన మాట్లాడుతూ గ్రామంలో నేటికి పరిస్కారం కానీ సమస్యలు అన్ని ఒక్కొకటి గా పరిస్కారం చేస్తామని చెప్పారు. ఇందిరమ్మ ఇండ్లు, అర్హులైన వారికి పెన్షన్లు, సిసి రోడ్ల నిర్మాణం చేయడం జరుగుతుందని, వీధి దీపాలు వేస్తామని చెప్పారు. గ్రామంలోని వార్డుల్లో ఎదుర్కొంటున్న మౌలిక వసతుల లోపాలు, రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి సమస్యలు, వెలుతురు సదు పాయం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టి పరిష్కరిస్తానని,పెద్దలు,చిన్నలు అన్న తేడా లేకుండా ప్రతి



ఇంటికి వెళ్లి సమస్యలు తెలుసుకుంటానని, వాటి పరిష్కారానికై కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అమలయ్యే ప్రతి సంక్షేమ పథకం గ్రామ ప్రజలకు అందించే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తనకు గ్రామస్తులు అండగా ఉండి ఆశీర్వదించి గెలిపించాలని గ్రామస్తులను కోరారు.ఈనెల 17న జరిగే సర్పంచ్ ఎన్నికల్లో కత్తెర గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రిన్సిపల్ సుధాకర్ కు ఆత్మీయ బదిలీ సన్మానోత్సవము



**చౌటుప్పల్.డిసెంబర్ 13. క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మండలం, తూప్రాన్ పేట గ్రామ పరిధిలోని ఎంజేపీటీ బాలుర పాఠశాల, కళాశాలలో ప్రిన్సిపాల్ గా విధులు నిర్వహించి బదిలీపై వెళ్తున్న ఎన్ సుధాకర్ కు పాఠశాల, కళాశాల ఉపాధ్యాయులు, లెక్చరర్స్, విద్యార్థులు, సిబ్బంది ఏటీపీ షబానా బేగం ఆధ్వర్యంలో పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ఆత్మీయ బదిలీ సన్మానోత్సవ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎన్ సుధాకర్ ను శాలువాతో సన్మానించి మెమొంటో అందజేసి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా తెలుగు లెక్చరర్ రవికుమార్ మాట్లాడుతూ... ప్రభుత్వ ఉద్యోగికి బదిలీలు సర్వసాధారణమని, ప్రిన్సిపల్ గా ఇంతకాలం ఇక్కడ చాలా క్రమశిక్షణ పట్టుదలతో పనిచేసి మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించడం మనందరికీ గర్వకారణమని అన్నారు. ఇప్పుడు వెళ్లేచోట కూడా విద్యార్థులను క్రమశిక్షణతో తీర్చిదిద్ది ఇంతకన్నా రెట్టింపు పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం ప్రిన్సిపల్ ఎన్ సుధాకర్ మాట్లాడుతూ.. వృత్తిరీత్యా తనకు సహాయ సహకారాలు అందించిన పాఠశాల కళాశాల అధ్యాపక బృందానికి, సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. విద్యార్థులు కష్టపడి చదివి రానున్న వార్షిక పరీక్షల్లో చక్కటి ఉత్తమ ఫలితాలు సాధించి ఎంజేపీటీ సొసైటీ కి, చదువు నేర్పిన గురువులకు , తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని సూచించారు.విద్యార్థులు వారితో గల అనుబంధాన్ని గుర్తు చేసుకుని భావోద్వేగానికి లోనయ్యారు.ఈ కార్యక్రమంలో పాఠశాల, కళాశాల అధ్యాపక బృందం, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



# రామగుండం పోలీస్ కమీషనరేట్ రెండోవ విడత పంచాయితీ ఎన్నికలకు భారీ బందోబస్తు

**శాంతియుత ఎన్నికల నిర్వహణే లక్ష్యం: రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝూ**



**పెద్దపెల్లి జిల్లా క్రైమ్ మిర్రర్ డిసెంబర్ 14 న్యూస్ :** రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జోన్ లలో రెండో విడుత గ్రామపంచాయతీ ఎన్నికలు ఫ్రీ అండ్ ఫేర్ ఎన్నికల నిర్వహణ లక్ష్యంగా పోలీస్ శాఖ పటిష్ట బందోబస్తు నిర్వహించడం జరిగిందని ఎవరైనా శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝూ హెచ్చరించారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి పెద్దపల్లి జోన్ పరిధిలో రెండోవ విడుత పాలకుర్తి, అంతర్గం, జూలపల్లి , ధర్మారం 04 మండలాలలో 73... గ్రామపంచాయతీలు .97.. పోలింగ్ కేంద్రాలలో,684.. పోలింగ్ లొకేషన్స్, మంచిర్యాల జోన్ పరిధిలో.. బెల్లంపల్లి, కన్నేపల్లి, భీమిని, తాండూర్, నేన్నెల, కాసిపేట్, వేమనపల్లి 07 మండలాలలో..114. గ్రామపంచాయతీలు, 112.... పోలింగ్ కేంద్రాలలో,724 పోలింగ్ లొకేషన్స్. మొత్తం రామగుండము పోలీస్ కమిషనరేట్ పరిధి లో 1680... మొత్తం పోలింగ్ కేంద్రాలలో సాధారణ పోలింగ్ కేంద్రాలు-1161...., క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు-..519 కలవు.

**రెండో విడుత గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లు**

డీసీపీ-02 , ఏసీపీ-07, సీఐలు-30, ఎస్ఐలు-95, ఏఎస్ఐలు/హెడ్ కానిస్టేబుళ్లు-270, కానిస్టేబుళ్లు -520, హెూం గార్డులు %-% 240, ఆర్మడ్ సిబ్బంది-190, -టీమ్స్ -32, రూట్ మొబైల్ పార్టీలు %-% 62, మిగతా సిబ్బంది, సుమారు 200, మొత్తంగా సుమారు 1700 మంది పోలీస్ మరియు భద్రతా సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది. కమిషనరేట్ పరిధిలో రెండో విడుత గ్రామ పంచాయతీ ఎన్నికలకు అవసరమైన బందోబస్తు ఏర్పాట్లు పూర్తి చేశాం. ఎక్కడ కూడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా ముందస్తు చర్యలు తీసుకున్నాం. అనుమానిత వ్యక్తులను బైండోవర్ చేశాం. చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేసి భద్రత కట్టుదిట్టం చేశాం. ఎక్కడైనా ఇబ్బందులు ఏర్పడితే, స్థానిక పోలీస్, డయల్ 100కు సమాచారం ఇవ్వాలి. ప్రజలు ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకోవాలి అని సీపీ తెలిపారు. పోలీస్ సిబ్బందితో రూట్ మొబైల్స్, స్ట్రైకింగ్ ఫోర్స్, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ ఏర్పాటు చేసి ఎన్నికల ప్రక్రియను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా పటిష్టమైన చర్యలు చేపట్టినట్లు తెలిపారు. కమీషనరేట్ లో ప్రశాంత వాతావరణం లో ఎన్నికలు నిర్వహించుటకు క్రిటికల్ పోలింగ్ గ్రామాలలో ఫ్లాగ్ మార్చ్ లు నిర్వహించి ఎన్నికలపై ప్రజల్లో భరోసా కల్పించడం జరిగిందని సీపీ అన్నారు



# నన్ను ఆదరించి ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తా .

**కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి: రమ నర్సిరెడ్డి**

**కోదాడ డిసెంబర్ 13 క్రైమ్ మిర్రర్ :** కోదాడ : మండల పరిధిలోని అడ్లూరు గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన పింగళి రమ నర్సిరెడ్డి గుర్తు కత్తెర గుర్తుపై గ్రామ ప్రజలు ఓటు వేసి గెలిపించాలని గ్రామ ప్రజలను అభ్యర్థించారు ఈ సందర్భంగా ఆమెమాట్లాడుతూ గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని ప్రజలను అభ్యర్థించారు ముఖ్యంగా గ్రామములో నెలకొని ఉన్న సమస్యలను పరిష్కరిస్తానని వీధిలైట్లు గ్రామ పరిశుభ్రత డ్రైనేజీ వ్యవస్థను లాంటి సమస్యలను పరిష్కరించేందుకు పాలకవర్గంతో కలిసి కృషి చేస్తానని తెలిపారు తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖ పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డి స్థానిక శాసన సభ్యురాలు నల్లమాడ పద్మావతి రెడ్డి పూర్తి సహాయ సహకారాలతో పెద్ద ఎత్తున నిధులు తీసుకువచ్చి గ్రామాభివృద్ధికి కృషి చేస్తానని గ్రామములో పెద్దల దాతల సహకారంతో రామలింగేశ్వర స్వామి దేవాలయాన్ని నిర్మించటం జరిగిందని ఆయన గుర్తు చేశారు త్వరలో మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి చేతుల మీదుగా ప్రతిష్టా మహెూత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించు కుందాం అని తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు కార్యకర్తలు పాల్గొన్నారు

# ఉప్పర్‌పల్లి గ్రామాన్ని రాజేంద్రనగర్ లేదా హైదర్‌గూడ ఏదైనా ఒకే డివిజన్‌లో పూర్తిగా విలీనం చేయాలి



**గండిపేట(క్రైం మిర్రర్):** ఉప్పర్‌పల్లి గ్రామాన్ని రాజేంద్రనగర్ డివిజన్, హైదర్‌గూడ డివిజన్‌లుగా విభజించిన నిర్ణయాన్ని పునపరిశీలించి మొత్తం గ్రామాన్ని ఒకే డివిజన్‌లో విలీనం చేయాలని సామ ఇంద్రపాల్‌రెడ్డి కోరారు. ఈ మేరకు చార్మినార్ జోనల్ కమిషనర్‌కు అభ్యంతర పత్రాన్ని అందజేశారు. ఆయన మాట్లాడుతూ ఉప్పర్‌పల్లి గ్రామాన్ని ఇటీవల గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఛార్మినార్ జోన్ పరిధిలో రాజేంద్రనగర్ డివిజన్, హైదర్‌గూడ డివిజన్‌లుగా రెండు భాగాలుగా విభజించిన విషయం తెలిసిందే. ఈ పరిపాలనా నిర్ణయం వల్ల గ్రామ నివాసులకు తీవ్ర అసౌకర్యం, సామాజిక అంతరాయం, కష్టాలు ఎదురవుతున్నాయన్నారు. చారిత్రకంగా ఏకైన గ్రామాన్ని అన్యాయంగా విభజించడం జరిగిందన్నారు. ఉప్పర్‌పల్లి గ్రామం అనాధిగా ఒకే గ్రామంగా కొనసాగుతుందన్నారు. ఇటీవల విభజన వల్ల కుటుంబాలు పరిసరాలు, ధీర్ఘకాలిక సామాజిక సంబంధాలు విడిపోయి గ్రామ ప్రజల్లో తీవ్ర ఆవేధనకు కారణమయ్యాయన్నారు. అనేక కుటుంబాలు ఇప్పుడు రెండు వేర్వేరు మున్సిపల్ డివిజన్‌ల పరిధిలోకి రావడం వల్ల పౌరసేవలు, పన్నులు, రికార్డులు, పరిపాలనా వ్యవహారాలలో అయోమం ఏర్పడుతుందన్నారు. ఉప్పర్‌పల్లి గ్రామ విభజనకు ముందు ప్రజల అభిప్రాయాలు తెలుసుకునేందుకు ఎలాంటి ప్జా సమావేశం, గ్రామ సభ నిర్వహించకపోవడం వల్ల గ్రామస్తుల్లో అసంతృప్తి, గృహణం ఏర్పడిందన్నారు. ఉప్పర్‌పల్లి గ్రామానికి సంబంధించిన రెవెన్యూ సర్వే నెంబర్లు, భూమి రికార్డులు, పరిపాలనా అనుసంధానాలు ఒకే విధంగా ఉండడం వల్ల గ్రామాన్ని ఒకే డివిజన్ పరిధిలో పరిపాలించడం సులభసాధ్యం, అనుకూల మైనందన్నారు. మొత్తం గ్రామాన్ని ఒకే మున్సిపల్ డివిజన్‌లో ఉంచడం ద్వారా సమర్థవంతమైన పరిపాలన, సామానమైన పౌరసేవలు అందజేత, ప్రజలకు సౌకర్యం కలుగుతుందన్నారు. వాస్తవాలు, పరిస్థితులను పరిగణలోకి తీసుకోని ఉప్పర్‌పల్లి గ్రామాన్ని రెండు మున్సిపల్ డివిజన్‌లుగా విభజించిన నిర్ణయాన్ని దయచేసి పునపరిశీలించాలన్నారు. గ్రామ నివాసుల నిజమైన అభిప్రాయాలను తెలుసుకునేందుకు సంబంధిత అధికారులతో ప్రజా సంప్రదింపులు, గ్రామ సభ నిర్వహించాలని అనారు. పరిపాలనా సౌలభ్యం, ప్రజా ప్రయోజనాన్ని దృష్టిలో ఉంచుకోని, ఉప్పర్‌పల్లి గ్రామం మొత్తాన్ని రాజేంద్రనగర్ డివిజన్ లేదా హైదర్‌గూడ డివిజన్‌లో ఏదైనా ఒకటిలో విలీనం చేయాలని కోరారు. న్యాయబద్ధత, వివేకంపై మాకు సంపూర్ణ విశ్వాసం ఉందని నిజమైన సమస్యకు అనుకూలమైన పరిష్కారం లభిస్తుందని ఆశిస్తున్నామన్నారు.

# యాదగిరిగుట్ట లక్ష్మినర్సింహ్మా స్వామి దర్శనానికి పాదయాత్రగా బయలుదేరిన రాజేంద్రనగర్ నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జీ, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి

**గండిపేట(క్రైం మిర్రర్):** రాజేంద్రనగర్ నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జీ, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఉదయం యాదగిరిగుట్టకు పాదయాత్రగా బయలుదేరి వెళ్లారు. మైలార్‌దేవ్‌పల్లి గ్రామంలోని హనుమాన్ దేవాలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించి అక్కడ నుంచి పాదయాత్రగా యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మినర్సింహ్మా స్వామి దర్శనానికి స్థానిక యువకులతో కలిసి బయలుదేరి వెళ్లారు. సుమారు 60 మంది యువకులు, నాయకులు, కార్యకర్తలతో పెద్ద ఎత్తున స్వామి వారి దర్శనం చేసుకునేందుకు తరలివెళ్లారు. అనంతరం స్వామి వారిని దర్శించుకోని నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో చల్లగా ఉండాలని కోరుకున్నారు.

